విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 22, అక్టోబరు 2024

మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టని అధికారులపై చర్యలు తీసుకోవాలి

పారిశుద్ధ్య పనిముట్లు,వాటర్ వర్క్‌లో జరుగుతున్న అవినీతి ప్రచారంపై కమిటీ వేయాలి
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

విశాలాంధ్ర–అనంతపురం: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ మున్సిపల్‌వర్కర్స్ యూనియం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగర పాలక కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం మేయర్ చాంబర్ వద్దకెళ్ళి ఆందోళన నిర్వహించారు.మేయర్ బయటకు వచ్చి సమాధానం చెప్పారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థలో కార్మికులకు సరిపడ పనిముట్లు ఇవ్వకుంటే వారు ఏ విధంగా పనిచేయాలన్నారు. పనిముట్లు తెప్పించే విషయంలో మరియు వాటర్ వర్క్స్ చేయించే దానిలో అవినీతికి పాల్పడ్డారని జరుగుతున్న ప్రచారాన్ని నిగ్గుతేల్చే విధంగా కమిటీ వేయాలన్నారు,దీర్ఘకాలికంగా ఉన్న ఈపీఎఫ్,ఈఎస్ఐ సమస్యలు పరిష్కారంకావడంలేదన్నారు. మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులు తీసుకోకుండా 2 సం.ల నుండి పెండింగ్ పెట్టారన్నారు.డెత్ క్లైములు అలానే ఉన్నాయన్నారు. కార్మికులకు అధికారుల నుండి పనివత్తిడి పెరిగిపోయిందని నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం చేయకుండా సంక్షేమ పథకాలు ఇవ్వాలన్నారు. బకాయిన్న 2011 సం. 9 నెలల ఈపీఎఫ్ కార్మికుల ఖాతాల్లో జమచేయాలన్నారు,మున్సిపల్ స్కూల్ స్వీపర్స్..వాచ్మెన్లకు 7 నెలలుగా వేతనాలు బకాయి పెట్టారని కార్మికులు ఎలా బతకాలో అధికారులు చెప్పాలన్నారు. పాలకవర్గం,అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే దశలవారి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈధర్నాలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లానాయకులు నాగరాజు, ప్రసాద్, శివకృష్ణ, నాగేంద్రబాబు, రఫీ, అసేన్, రామాంజినేయులు, ఎర్రప్ప, దేవమ్మ, నాయుడు, కాంతమ్మ, లక్ష్మిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర–గుత్తి: మున్సిపాలిటీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మండల సీపీఐ కార్య దర్శి రాందాసు మాట్లాడుతూ గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పలుసమస్యలు పరిష్కరించాలని, మౌలిక సదు పాయాలు కల్పించాలని,రోడ్లన్నీ మరమ్మత్తులు..కొత్త రోడ్లనిర్మాణం, మురికి కాలువలు, చెత్తకుండీల శుభ్రం చేయాలన్నారు. వక్కల కుంట మరవ పారితే ఆ మురికి నీళ్లన్నీ కూడా స్వీపర్ కాలనీ లోకి, సీపీఐ కాలనీ మున్సిపాలిటీ రోడ్లన్నీ కూడా దెబ్బతిన దానికి కారణమన్నారు.గుత్తి కోట దర్గా మీద నుండి కురబవీధి అమృత టాకీస్ వెనుక ఎస్సీ కాలనీ మీదుగా పెద్ద వంక కూడా పారుతుందన్నారు. కాల్వ ప్రహరీ గోడ నిర్మించి నడవడానికి 4 అడుగులు రోడ్డు నిర్మించాలని తదితర సమస్యలున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా వినతిపత్రం ద్వారా కోరారు. మండల సీపీఐ కార్యదర్శి రామదాసు,పట్టణ కార్యదర్శి రాజు యా దవ్, మండల సహాయ కార్యదర్శులు మధుసూదన్ రావు, నర సింహులు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట రాముడు,పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, దానియల్, రామ కృష్ణ, మల్లికార్జున తదిరులున్నారు.

ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్

విశాలాంధ్ర–యాడికి: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు తక్షణమే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెద్దవడుగూరు మండల కేంద్రం లోని షాదిఖానాలో మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ అధ్యక్షత ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ బిజెపి మిత్రపక్షాల ఎన్డీఏ ప్రభుత్వం రెండుసార్లు సంపూర్ణ మెజారిటీతో ప్రధానిగా నరేంద్ర మోడీ పరిపాలన చేశారు. మూడోసారి ఎన్నికల్లో బిజెపి కూటమికి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని, మాట్లాడే స్వేచ్ఛ వాక్ స్వాతంత్రం, ఉన్న దేశం భారతదేశం అని ప్రజాస్వామ్య దేశంలో లౌకిక అనే పదాన్ని తొలగిస్తామని దుర్మార్గం మైనటువంటి కుట్రలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు ఘటనాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు అందించాలన్నారు. సకాలంలో వర్షాలు పడక పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి సిపిఐ పార్టీని బలోపేతం చేసి పార్టీకి సైనికుల్లా పని చేయాలన్నారు. నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు చుక్కలు తాకుతున్నాయని మండిపడ్డారు. ఏం కొనేటట్లు ఏం తినేటట్టు లేదని సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. పాలక ప్రభుత్వాలు నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి,తాడిపత్రి నియోజకవర్గకార్యదర్శిరంగయ్య, మండల సహాయ కార్యదర్శి పోల రంగస్వామి సీపీఐ నాయకులు నారాయణ, లింగన్న, ఏఐటీయూసీ మండల కార్యదర్శి హుస్సేనపీరా, రంగనాయకులు, శ్రీనివాసులురెడ్డి అల్లాబాకాష్, శేషగోపాల్, సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి-ఏఐవైఎఫ్

విశాలాంధ్ర–పామిడి: అఖిలభారత యువజన సమాఖ్య గార్లదిన్నె మండల సమితి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ వినతిపత్రం సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాసహాయ కార్యదర్శి శ్రీనాథ్ చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెన్నానది నుండి అనేక ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా గ్రామాల్లో నడుపుతున్నారు. ఆ ట్రాక్టర్లు నడిపేట్రాక్టర్లు నెంబర్‌ప్లేట్లు డ్రైవర్లకు లైసెన్సులు కూడా చాల మందికి లేవు. ఇసుక తీసుకొని వెళ్లే సమయాల్లో ఇసుకపై కనీసం పట్టలు కూడా కట్టడం లేదన్నారు.ఆటో డ్రైవర్లు ఆటోల్లో పరిమితికి మించిన సౌండ్స్ పెట్టుకొని వెళుతున్నారు వాళ్ళు ప్రయాణించే అప్పుడు వెనక నుంచి వచ్చే వారు హార్న్ కొడుతున్న ఆమ్యూజిక్ సౌండ్స్‌తో ఆటో డ్రైవర్లకి వినవడం లేదని, పరిమితికి మించి ప్రయాణీకులు, స్కూల్ పిల్లలని ఎక్కించుకొని వెళ్తున్నారు. అందులో ప్రయాణించే ప్రయాణికులకు చాల ప్రమాదముందన్నారు.ఈ సమస్యను సబ్‌ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని శ్రీనాథ్ చౌదరి తెలిపారు.. ఈసమావేశంలో నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,నరేంద్ర,సురేష్‌లు పాల్గొన్నారు.

సంచలన తీర్పు వెలువరించిన జిల్లా జడ్జి

విశాలాంధ్ర–అనంతపురం: అనంతపురం జిల్లా, కంబదూరు మండలం, కదిరి దేవరపల్లికి చెందిన హరిజన రుద్రేష్..విజయలక్ష్మి అనే ఓ మహిళ దారుణ హత్య కేసులో ఐపీసీ సెక్షన్ 302 క్రింద యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ రూ.25 వేల జరిమానా విధించారు. సెక్షన్ 404కింద మూడేళ్ల కఠిన కారాగారశిక్ష విధిస్తూ .. ఐతే ఈ శిక్షలు ఏక కాలంలో అమలు అవుతాయని తీర్పులో పేర్కొంటూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు.

ముందస్తు అడ్మిషన్స్ చేపడుతున్న చై.నా.యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థలు 2025-26 అకాడమిక్ ఇయర్‌కి జూనియర్ కళాశాల అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సోమవారం అనంతపురం జిల్లా ఇన్చార్జ్ డీఈవో కృష్ణయ్యకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంత రాయుడు, కుల్లాయిస్వామిలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య-నారాయణ పాఠశాల యాజమాన్యాలు ప్రస్తుత విద్యా సంవత్సరం నడుస్తోంది. 2025-26 అకా డమిక్ ఇయర్‌కి సంబంధించి ఆయా విద్యాలయాల్లో పది అభ్యసి స్తున్న విద్యార్థుల తల్లితండ్రులకు కాల్ చేసి, విద్యార్థులపై ఒత్తిడి తీసుకొని వచ్చి అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఇప్పుడే శ్రీచైతన్య నారాయణ ఇంటర్ కళాశాలలో అడ్మిషన్ చేసుకోవాలని వాళ్లను బలవంత పెట్టడం సరైంది కాదన్నారు. ఇప్పుడు చేరితే మీకు ఫీజు రాయితీ కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకున్న తర్వాత విజయవాడ, కర్నూలు కేంద్రాలకు వెళ్తే ఇక్కడ రాసిన ఫీజు కాకుండా లక్షల రూపంలో ఫీజులు తీసుకుంటారు. అడ్మిషన్ చేసిన వారికి అది గితే మాకు సంబంధం లేదు. వాళ్లు చేయలేదని మాయమాటలు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యార్థుల, తల్లితండ్రులు వారి పిల్లలు ఇంటర్మీడియట్లో తమకు ఇష్టమైన కళాశాల చేర్చుకోవడానికి లేకుండా పోవడం బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ జూన్‌లో చేసుకోవాలని ప్రకటిస్తుంది..కానీ జూన్ మాసానికి ఇంకా 8 నెలలు ఉన్నప్పటికీ ఇప్పటికే అడ్మిషన్లు చేస్తున్న శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల యాజమాన్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యా సంస్థల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వారు చేస్తున్న మోసాలకు మీరు బలి కావద్దని విద్యార్థుల తల్లితండ్రులకు ఏఐఎస్ఎఫ్‌గా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు హర్ష కార్తిక్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

విశాలాంధ్ర–ఆత్మకూరు: ఆత్మకూరు బైపాస్ లో ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొని రాయదుర్గం మండలం గ్రామదట్లకు చెందిన మల్లికార్జునకు తీవ్ర గాయాలయ్యాయి. 108 కోసం గంటపాటు ప్రమాదం జరిగిన చోటే ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో తర్వాత వద్దుపల్లి టోల్గేట్‌లోని 1033 వాహనంలో చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. సోమవారం మండల కేంద్రానికి సమీపంలో ముట్టాల రోడ్డులో ముగ్గురు వ్యక్తులు ఆటో ప్రమాదానికి గురై 108 కు ఫోన్ చేసిన అందుబాటులో లేదని మరో ప్రైవేటు ఆటోలో చికిత్స కోసం అనంతకు తరలిపోయారు. ఆత్మకూరు ఆరోగ్య కేంద్రంలో108 వాహనం శిథిలావస్థలో దర్శనమిస్తోంది. బాధితుల పాలిట శాపంగా మారింది.

ఏపీ వాలంటీర్ల హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి

విశాలాంధ్ర–అనంతపురం: రాష్ట్రవ్యాప్తంగా 2.60 లక్షల మంది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్లో నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఏపీ వాలంటరీ అసోసియేషన్ అనుబంధ ఏఐవైఎఫ్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వాలంటరీ అసోసియేషన్ ఏఐవైఎఫ్ అనుబంధ సంఘం జిల్లా కన్వీనర్ సంతోష్ కుమార్, కో-కన్వీనర్ ఆనంద్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి వీధుల్లో కొనసాగించాలని ఎన్నికల హామీ ప్రకారం వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం, బకాయి వడ్డ 4 నెలల గౌరవ వేతనాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు. ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిలా వాలంటీర్స్ కీలకంగా వ్యవహరించడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో వాలం టీర్లను కోనసాగిస్తాం. రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల్లో హామి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎర్పడి 100 రోజులు గడుస్తున్న నేటికి వాలంటీర్లకు సమస్య పరిష్కారం కోసం చర్చించలేదు. ఇప్పటి వరకు ఏడు సార్లు మంత్రివర్గ సమావేశాలు నిర్వహించినా 2.60 లక్షల మంది వాలంటీర్ల భవిష్యత్ ఏమిటి అంటే ప్రభుత్వ పెద్దల నుండి స్పందనలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.60లక్షల వాలంటీర్స్కి న్యాయం చేయాలని,అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) అనుబంధ సంఘంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోషియేషన్‌ను ఎర్పాటు చేసుకొవడంతో పాటు ఇప్పటికి పలుమార్లు రాష్ట్ర మంత్రులు నారాలోకేష్, డోలా బాల వీరాంజనేయస్వామి, కొల్లురవీంద్ర, పి.నారాయణ, కొలుసు పార్థసారధి, రామనారాయణరెడ్డి, కింజారపు అచ్చ నాయుడు తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, డిప్యూటి కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్స్ గురించి ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేరుస్తామని ప్రకటించారన్నారు. క్రెడికే పరిమితం కాకుండా ఈసారి జరిగే క్యాబినెట్ సమావేశంలో ఏపీ వాలంటరీ గురించి స్పష్టమైన తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య,ఏపీ వాలంటరీ అసోసియేషన్, వాలంటీర్లుగా ప్రభుత్వనికి తెలపాలని జిల్లా కలెక్టర్‌ని కోరడం జరిగిందన్నారు.

ఈ వాలంటరీలు కరణ వెంకటేష్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పల్లె పండుగ పనులు ఉపాధి కూలీలతో చేయించాలి-సీపీఐ రామాంజనేయులు

విశాలాంధ్ర–శింగనమల: మండల వ్యాప్తంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో గుర్తించిన పనులు ఉపాధి కూలీలతో చేయించాలని, పనుల్లో నాణ్యత పెంచాలని, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ బ్రహ్మయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకంలోని పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ కేంద్రమైన శింగనమలలో 4 నెలల నుండి విద్యుత్ అధికారి లేక రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రెగ్యులర్ ఏఈ నియమించి అప్రకటిత విద్యుత్ కోతలు ఆపాలని, రెవిన్యూ శాఖలో పట్టుకొమ్మలుగా ఉన్న విఆర్వోలు రైతులుకు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వీఆర్వోలు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా చౌక ధాన్యపు డిపో డీలర్లు తూకాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం నుంచి నిత్యవసర వస్తువులు,బియ్యం, కంది బేడలు చక్కెర పామాయిల్ తదితర వాటిని ఏమాత్రం ప్రజలకు అందించకుండా బియ్యం మాత్రమే అందిస్తున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎం.శ్రీనివాసులు, పత్రా శివశంకర్, దైవత్వం, దుబ్బన్న, పెక్షావలి, లక్ష్మిరంగయ్య, ఇరువెందల శ్రీరాములు, మట్ల గొంది శంకర, ఉల్లికల్లు ఆదినారాయణ, చిన్న జలాలపురం నాగముని, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర–అనంతపురం: రజకవృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు లింగమయ్య సోమవారం రజక సోదరులను కలిసి మంగళవారం బీసీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నా ను విజయవంతం చేయాలని కరపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ... రజకులను టు డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేసి మనకు రావలసిన హక్కులను కాపాడుకోవాలని దానికోసమే బిసి కార్పొరేషన్ దగ్గర రేపు జరిగే ధర్నాను రజకులను జయప్రదం చేయాలన్నారు. రజకులకు గ్రామీణ ప్రాంతాలలో దోబీ ఘాటు లేక నీట్ సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు బట్టలు ఉతికి ఇవ్వాలంటే ఎంత కష్టంగా ఉందో అది ప్రభుత్వం అర్థం చేసుకోలేక పోతుంది ఈ ప్రభుత్వమే నా బీసీ కార్పొరేషన్ కి నిధులు ఇచ్చి రజకులకు రావలసిన కనీస అవసరాలున్న కల్పించాలని రేపు జరిగే ధర్నాను విజయవంతం చేస్తామని రజకులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివిహరి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలకు రహదారి ఏర్పాటు చేయండి

జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు పాలిటెక్నిక్ కళాశాల కు రహదారిని ఏర్పాటు చేయాలని సోమవారం అనంతపురంలో ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రభుత్వం చిన్న ముష్టూరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిందని ఈ కళాశాల గ్రామానికి ఒక కిలోమీటర్ దూరంలో కొండ ప్రాంతంలో ఉండడంతో వెళ్లడానికి సరైన రహదారి లేకపోవడం వల్ల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ కళాశాలలకు వెళ్లేందుకు రహదారి నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, వంశీ, నగర కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్ర సమస్యలపై సీపీఐ ధర్నా

విశాలాంధ్ర–ఆత్మకూరు: స్థానిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆసుపత్రి సమస్యలపై సోమవారం సీపీఐ మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, శివల ఆధర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి రోగులొస్తే కట్లు కట్టించుకోవడానికి రోగులే బయట నుంచి బ్యాండేజ్ క్లాతు మందులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరకమైన సేవలు కూడా అందించకపోతే పేదలకు దిక్కెవరన్నారు. డాక్టరును కూడా తీసుకువెళ్లి అక్కడ రోగులకు అందుతున్న సేవలు పరిశీలించారు. కట్లు కట్టించుకోవడానికి వచ్చిన రోగులు చేతిలో బ్యాండేజ్ క్లాత్‌తో రావడం గమనించి వైద్యాధికారిని నిలదీశారు. ఆసుపత్రిలో రోగులం దరికీ తాము వైద్య సేవలు అందిస్తున్నామని పెద్ద పెద్ద కట్లు కట్టించుకునే వారికి బ్యాండేజ్ క్లాతు సరిపోయినట్టు లేదని అందుకే అలా చెప్పి ఉంటారని వైద్యాధికారి వివరణ ఇచ్చారు. ఆసుపత్రికి ప్రస్తుతం ప్రతిరోజు 150కి మించి రోగులు ఓపి విభాగంలో నమోదవుతున్నారని మండల పరిధిలోని వారు మాత్రమే కాక సమీప మండలాల ప్రజలు ఆత్మకూరు ఆసువత్రికి విచ్చేస్తున్నడంతో ఓపి పెరిగి ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు సరిపోవడంలేదని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. పాముగోరు కొండంత అడిగితే గోరంత సహాయం చేస్తున్నట్టుగా వైద్యవిభాగం స్పందిస్తున్నట్టుగా వారి మాటల్లో వ్యక్తం అవుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కార్యదర్శి కే పోతులయ్య మాట్లాడుతూ రోగులకు మందులు అందించలేని ఆసుపత్రి దండగ కదా అని విమర్శించారు. స్థానిక ఆసుపత్రిలో మందులు కొరత ఉన్న విషయాన్ని జిల్లా అధికారులకు నివేదించి రోగులందరికీ అవసరమైన స్థితిలో మందులు సరఫరా చేసి నాణ్యమైన వైద్యం అందించాలని విద్యాధికారునికి సూచించారు. వారి సిబ్బంది వచ్చి ఆందోళనకారులు వైద్యాధికారి ముందు సమావేశపరచి ఆందోళన విరమింప చేశారు. మళ్లీ మళ్లీ ఇలాంటి సమస్యలు తలెత్తకుండా రోగులకు సరైన వైద్యం అందించడానికి ఆసుపత్రి సిబ్బంది కృషి చేయాలని ఎస్సై సూచించారు. రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, మండల సమైక్య కార్యదర్శి సరస్వతి, సిపిఐ నాయకులు హనుమన్న, గోవిందు, గోపాల్ నాయక్, నాగరాజు నాయక్, వెంకటేష్ నాయక్, తులసి నాయక్, భాస్కర, నారాయణస్వామి, తులసి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

విశాలాంధ్ర–తాడిపత్రి: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ రజాక్ వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవియాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేకమంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలకు సచివాలయంలో అర్జీలు ఇచ్చారు.కానీ అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వక పోగా సచివాలయలలో ఇళ్ల స్థలాల విషయంలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అర్హులుగా ఉన్న వారందరినీ సిస్టం వాల్యుయేషన్ ఇస్ ట్రూ అని, ఫార్వర్డ్ టు విఆర్వోని, నో రిమార్క్స్ అని ఇలా పలు రకాల కారణాలతో అర్జీలన్ని పెండింగ్లో ఉంచారు. గతంలో సచివాలయాల విఆర్‌ఓలపై తహసిల్దార్ కి ఫిర్యాదు ఇచ్చాము. కానీ న్యాయం జరగక పోగా ఆలూరు వద్ద ఉన్న బంజరు భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు స్థలాలు వేసాము. అప్పటి డీఎస్పీ, సీఐ తహసిల్దార్ తో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని చెప్పారు. అప్పటి తహసిల్దార్ కి దాదాపు 500 పైగా అప్లికేషన్లు ఇచ్చాము. అది వెరిఫికేషన్ ఎంతవరకు అయ్యాయి ఇంతవరకు తెలియపరచలేదు. సచివాలయాల్లో మాకు న్యాయం జరగలేదని వెంటనే ఇచ్చిన అప్లికేషన్లను వెరిఫికేషన్ చేయాలని లేని పక్షమున అప్లికేషన్ ఇచ్చిన పేద ప్రజలందరిని కలుపుకొని రిలే దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సమైక్య సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలవేముల సూరి ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ నాయకులు ఉమాగౌడ్, రవికుమార్, రమణ పాల్గొన్నారు.

రీ సర్వేలో ఇచ్చిన పాసు పుస్తకాల రద్దు చేయాలి

విశాలాంధ్ర–పుట్లూరు: అరకటవేములలో సోమవారం రీసర్వే లోని సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు రీసర్వే రద్దు చేస్తున్నామని చెప్పారు.మరి రీసర్వే రద్దు చేస్తున్నారా లేక కొనసాగిస్తున్నారా ప్రజలకు తెలపాలన్నారు 1999 లో భూమి లేని నిరుపేదలైన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రైతుల వద్ద భూమిని కొనుగోలు చేసి ఒక్కొక్క రైతుకి 2.13 ఎకరాలు చొప్పున రెవెన్యూ రికార్డుల్లో ఉందన్నారు. 14 మందికి రైతులకు గతంలో ఎవరి పాస్ పుస్తకం వారికే ఉంటూ వారి వద్ద తమ భూమి వివరాలు గోప్యంగా ఉండేది జగనన్న భూ సురక్ష పేరుతో రీసర్వే చేయడంతో రైతులకు ఉమ్మడిగా రెవెన్యూ రికార్డులలో చేర్చడం జరిగినది. వాటితోపాటు భూమి వివరాలు బట్టబయలు కాగా బ్యాంకులలో క్రాప్ లోనుకు ఇబ్బందిగా ఉందని పలు రైతులు వాపోతున్నారు కావున ఏ రైతు పుస్తకం వారికే ఇచ్చి ఎవరి భూమి వారికి సర్వే చేసి కొలతలు చూపించాలని రైతుల తరపున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా సభలోని అధికారులకు వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి, వెంకటనారాయణ, తిరుపాలు, గంగరాజు, పెద్ద కొండయ్య, రత్నమ్మ, చిన్ననారయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరు వీరుల ఆశయాలు స్ఫూర్తిగా పునరంకితమవుదాం

విశాలాంధ్ర–అనంతపురం: సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని అనంతపురం రేంజ్ డి.ఐ.జి.డా.షిమోసి, జిల్లా ఎస్పీ పి. జగదీష్‌లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యా లయ ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామన్నారు. దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. బాధ్యతాయుతమైనది. శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. న్యాయశాఖ, ఇతర ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పోలీసులు పని చేస్తున్నారు. నేరాల నియంత్రణ, ముద్దాయిలకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు కారుణ్య నియమాకాలు, అందాల్సిన బెన్ఫిట్స్ అందజేయడం జరుగుతోంది. కానిస్టేబుల్ నుండీ ఐ.పి.ఎస్ అధికారుల వరకు ఉద్యోగంలో చేరే ముందు అందరూ ఒకే తరహా ప్రతిజ్ఞ చేస్తారు. ఆ ప్రతిజ్ఞ సారాంశానికి అనుగుణంగా విధుల్లో నిరంతరం ప్రజలు, సమాజం కోస పని చేద్దామని డి.ఐ.జి పిలుపునిచ్చారు. 1959 అక్టోబర్ నెల 21న లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది అమరులయ్యారు. వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ. 2023-24లో అసాంఘిక శక్తులతో పోరాడి అన్ని పోలీసు విభాగాలకు సంబంధించిన 214 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రంలో కూడా ఇద్దరు పోలీసులు ఉన్నారు. మన జిల్లాలో కూడా వివిధ కారణాలతో విధి నిర్వహణలో చనిపోయిన 12 మందిలో 09 మంది పోలీసులు, ముగ్గురు హెూంగార్డులున్నారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నానున్నారు. జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ 1959 లో మన దేశ సరిహద్దుల్లో చైనా బలగాలకు మన దేశ బలగాలకు యుద్ధం జరిగింది. ఆ వీరోచిత పోరాటంలో మన సిబ్బంది అసువులు బాసారు. ఆ పోలీసు అమరులను స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని తెలిపారు. జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. నాడు భక్త ప్రహ్లాదుడు వేడుకుంటే శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమయ్యాడు. నేడు... ప్రజలు పిలిస్తే చాలు పోలీసులు అక్కడ వాలి బాధిత ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర–డి.హిరేహాల్: మండల పరిధిలో ఐదుగురు పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్ళను అరెస్టు చేసి వారి నుండి రూ.4,740 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. నాగరాజు, రుద్రప్ప, ధనుంజయ, లాలుస్వామి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

మండలం వాహనాలు తనిఖీ చేస్తుండగాబళ్లారి-కర్ణాటక ద్విచక్ర వాహనంపై కర్ణాటక మద్యం టెట్రోపాకెట్లను తీసుకొని వస్తుండగా తనిఖీలో పట్టు పడ్డాడు. 28 టెట్రాపాకెట్లు స్వాధీనం చేసుకొని మహేష్ ఎంపీటీసీ గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు .

పోలీసుల సైరన్ విని గొర్రెలు వదిలిపెట్టిన దొంగలు

విశాలాంధ్ర–శింగనమల: పోలీసులు రాత్రి గస్తీలో భాగంగా గార్లదిన్నె రోడ్డుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య తన సిబ్బందితో వాహనంలో వెళుతుండగా చిన్న జలాలపురం గ్రామం దగ్గర ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బొలెరో వాహనం లో ఎనిమిది గొర్రెలను అపహరించుకొని పోతూ ఉండగా, సర్కిల్ ఇన్స్పెక్టర్ వాహనం సైరన్ విని ఆ గొర్రెలను చిన్న జలాలపురం గ్రామం సమీపంలో సుమారు అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో వదిలి పారిపోయినారని గొర్రెలను శింగనమల పోలీస్ స్టేషన్‌కు తరలించినామని, గొర్రెలు పోగొట్టుకున్న వారు ఎవరైనా యజమానులు తగిన ఆధారాలు తీసుకొని స్టేషన్‌కు రావాలని కోరారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంళగవారం 22,అక్టోబరు 2024

వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోండి-ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేమనారాయణ, మహాదేవులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చేతన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 32 మండలాల్లో అతివృష్టి.. అనావృష్టి వలన వారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రైతుల పెట్టుకున్న అనేక పంటలు వానకు తడిసి ముద్దయినాయన్నారు. వేరుశనగ, కంది ,మిరప, టమోటా ,ఆముదం, బొప్పాయి మొదలగు పంటలు జిల్లా వ్యాప్తంగా లక్షలాది రూపాయలుపంట నష్టం జరిగిందన్నారు. జిల్లా అధికారులు పంటల పరిశీలన చేసి సమగ్ర సర్వే చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. మొన్న కురిసిన వర్షాలకు పిడుగులు పడి గొర్రెలు మేకలు ఆవులు రైతులు చనిపోయారన్నారు. 32 మండలాల్లో నష్టపోయిన రైతులను ఒక్కో రైతుకి రూ.10 లక్షలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య , జిల్లా సహాయ కార్యదర్శి అగ్గి రామ్మోహన్ మరియు రైతులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కనిశెట్టి పల్లి వినోద్ కుమార్, జిల్లా సమితి సభ్యుడు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ చిలమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పైసలు ఇవ్వనిదే పని జరగదంటూ సామాన్యులకు నేరుగా కార్యాలయంలో వెళ్లి అడిగితే కొంతమంది సిబ్బంది డాక్యుమెంట్ రైటర్లా దగ్గరకు పంపిస్తున్నారని దళారుల ద్వారా మాత్రమే పని జరుగుతుందని ప్రజలు నేరుగా వెళితే పని జరగదని సోమందేపల్లి కి చెందిన ప్రసాద్ తన పని కోసం 20 రోజుల నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ తన పని మధ్యవర్తులను కలిస్తేనే జరుగుతుందని సబ్ రిజిస్టర్ లోని సిబ్బంది అలా చెప్పారని, సబ్ రిజిస్టర్ ముందరరే ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీబీ అధికారులు అవినీతి అధికారుల పైన సోదాలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు, అవినీతికి హద్దు అదుపు లేకుండా యదేచ్ఛగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యుల పని జరగటం లేదని సామాన్యులకు సైతం న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నాగిరెడ్డి, రైతుసంఘం నాయకులు వెంకటేషప్ప,నాయకులు సమీవుల్లా, జియ, నౌషాద్, రామంజప్ప, గౌస్, చాంద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చేర్చిన విధంగా వాలంటీర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సకల రాజా పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేతనకు మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వాలంటీర్లు కీలకంగా ప్రజలకు తక్కువ వేతనాలతో కీలకమైన సేవలు అందించారన్నారు.కరోనా సమయంలో చేసిన వాలంటీర్ల సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వాలంటీర్ల జీతాలను తక్షణమే ఇవ్వాలన్నారు. అతి తక్కువ వేతనంతో ప్రజలకి నిశ్వార్థంతో ప్రజలకు సేవ చేశారని, ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా వున్నారన్నారు. ఒక పార్టీకి అనుబంధం గా పని చేశారానేది అవాస్తవం కాదన్నారు. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశం నిర్ణయం చేయాలని,మానిఫెస్టో లో చెప్పినట్లుగా 10 వేల వేతనం తో తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ సెక్రటరీవినోద్ కుమార్ ,పవన్, వెంకటేష్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుకుంటలో కూలిన మిద్దెలు

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి కళ్ళ కుంటలో రాములగుడి సమీపంలో సోమవారం ఉదయం 3 పాత మిద్దెలు చిరంజీవి అన్నదమ్ముల నివా సాలు పక్క పక్కన కలిసి ఉండడంతో ఇటీవల కురిసిన వర్షాలకు కుప్పకూలై ప్రమాదంలో ఒక మహిళ చిన్నారి నీరజ ఏడు సంవత్సరాలు ఇద్దరు గాయపడంతో 108 వాహనంలో హిందూపూర్ ప్రభుత్వ వైద్యశాలకు తరించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

రైల్వే రోడ్డు వెడల్పులో అపోహలు వీడండి

విశాలాంధ్ర-హిందూపురం : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు కౌన్సిల్ తీర్మానం మేరకు రైల్వే స్టేషన్ రోడ్డు విస్తీర్ణంలో 70 అడుగుల కే నిర్ధారించబడినదని, రోడ్డుకి ఇరువైపులా 35 అటు అటు 35 అడుగులతో, అలాగే ఎన్టీఆర్ సర్కిల్ నందు నూరు అడుగులతో రోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతున్నాయని, అందరూ అర్థం చేసుకుని పట్టణ అభివృద్ధికి సహకరించాలని, మునిసిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు రైల్వేటేషన్ రోడ్డు బాధితులకు తెలిపారు.

కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ఎంపీపీ ప్రమీల మూర్తిఅధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ సమావేశం కోరం లేక వాయిదా వేసిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలో 22 మంది ఎంపీటీసీలకు గాను కేవలం ఆరుగురు మాత్రమే సభ్యులు హాజరయ్యారు.అయితే 8 మంది ఉండాల్సి ఉండగా మరో ఇద్దరి కోసం దాదాపు గంటకు పైగా అధికారులు ఫోన్ల ద్వారా సమావేశానికి రావాలని నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.అయితే చివరకు కోరం లేకపోవడంతో ఎంపీడీవో నరేంద్ర కుమార్ మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం 10:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే సమావేశానికి జడ్పిటిసి పాలే జయరాం నాయక్,వైస్ ఎంపీపీ నాగభూషణ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, ఎంపీడీవో నరేంద్ర కుమార్, తహసిల్దార్ మారుతి, విద్యుత్ శాఖ ఏ ఈ బాలకృష్ణ నాయక్, తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సర్పంచులు పాలసముద్రం, ఒడిగేపల్లి, మల్లాపల్లి, గుంతపల్లి, కమ్మవారి పల్లి, రెడ్డిచెరువు పల్లి ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు.

గోరంట్లలో దుకాణాల్లో భారీ చోరీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్లలో వరుస చోరీలు జరుగుతూనే ఉన్నాయి, దొంగలు పైకప్పు కు రేకులు వేసిన దుకాణాలే టార్గెట్గా చేసుకొని దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసిరుతున్నారు. ఆదివారం రాత్రిలో పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న చిత్రావతి నది ఒడ్డున గల షాన్వాజ్ ఎంటర్ప్రైజెస్ దాదా పీర్ మోటార్ మెకానిక్ షావులో దాదాపు 5 లక్షల విలువగల నాలుగు కొత్త మోటార్లు ఫ్యాన్లు వైర్ కాల్స్ కొళాయిలు ఇతర సామగ్రి ని పైకప్పుకు రేకులు తొలగించి ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది, దీంతో బాధితుడు దాదా పీర్ ఉదయం షాపు తెరవడానికి రాగా పైకప్పు కు వేసిన రేకు తొలగించి, సామగ్రి ఎత్తుకెళ్లడంతో పోలీసులకు సమాచారం అందించాడు, పక్కనే గల కలీం టీ స్టాల్ లో దాదాపు 26 వేల విలువగల సిగరెట్లు,2 వేల విలువ గల కూల్ డ్రింక్స్ తో పాటు కొంత నగదును షటరు కు వేసిన తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లి ఎత్తుకెళ్లారు, దీంతో సిఐ బోయ శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, అయితే క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేపట్టామన్నారు, రేకుల పైకప్పు దుకాణాలే టార్గెట్గా చేసుకొని గోరంట్ల పట్టణంలో వరుస చోరీలు జరుగుతున్నాయని పోలీసులు రాత్రి వేళల్లో గస్తి నిర్వహించి కొత్త వ్యక్తులపై నిఘా ఉంచాలని దుకాణదారులు కోరుతున్నారు.

ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి బుక్షంపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ ప్రాంతంలో ఆదివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో రొద్దం గ్రామానికి చెందిన దళిత శేషు(21), పెనుగొండ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో కోగిరకి చెందిన గంగరాజు(23) అనంతపూర్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు శేషు తన చెల్లెల్ని విజయవాడకు పంపించే ప్రయత్నంలో ధర్మవరంలో రైలు ప్రయాణం రద్దు కావడంతో చెల్లెలిని గ్రామానికి తీసుకొస్తున్న సందర్భంలో గంగరాజు గ్రామం నుండి తన బంధువు ప్రమాదంలో గాయపడ్డారని, తెలిసి కలవడానికి వెళ్తూ ద్విచక్ర ఢీ కొన్న ప్రమాదంలో ప్రతి చెందాడని తెలిపారు. బాలిక గాయాలతో అనంతపురంలో చికిత్స పొందుతున్నది పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

టీడీపీ సభ్యత్వ నమోదుతోనే పెనుమార్పులు-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: టీడీపీ సభ్యత్వ నమోదు ద్వారా పెనుమార్పు తీసుక రావడమే కాకుండా రెట్టింపు ఉత్సహంతో పనిచేద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.సోమవారం కదిరి మదనపల్లి రోడ్డులోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో టీడీపీ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల టిడిపి శ్రేణులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సభ్యత్వం తీసుకుంటే పార్టీ నుంచి గుర్తింపే కాకుండా వ్యక్తిగతంగా ఉపయోగపడుతుందన్నారు. సభ్యత్వం చేసే సమయంలో సమూహంగా ఇంటింటా తిరుగుతూ వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రెండేళ్ల పాటు రూ.5 లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఒక సైనికుడిలా పని చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పవన్ కుమార్ రెడ్డి,పర్వీన్ భాను,డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్ బాబు,సులేమాన్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు వ్యవస్థ కీలకం-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: దేశం సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని , ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందని, పోలీసుల త్యాగాలను గుర్తించుకొని విధుల్లో పునరంకితం అవుదామని జిల్లా కలెక్టర్ టిఎన్.చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న సంయుక్తంగా పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ కలెక్టర్,ఎస్పీ, జడ్జిలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చైనా వారితో పోరాడి అమరులైన పోలీసులు ఆనాటి నుండి ఈనాటి వరకు పోలీస్ వ్యవస్థ లో ప్రాణాలను లెక్కచేయకుండా దేశ రక్షణలో ప్రాణాలు అర్పిస్తున్న వారి త్యాగాలను అందరం గుర్తుపెట్టుకోవాలన్నారు. పోలీసుల త్యాగాలను గుర్తించుకునే దినం. 1959 అక్టోబర్ 21 న లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండీ ప్రతీ ఏటా సంస్మరణ దినం జరుపు కుంటున్నాం. దేశ రక్షణలో 2023-24 దేశవ్యాప్తంగా 216 మంది పోలీసులు ప్రాణాలు బలిదానం ఇచ్చారని, వారిలో కూడా మన రాష్ట్రంలో కూడా ఇద్దరు ఉన్నారని వారి త్యాగాలు మరవలేనివని వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.విధి నిర్వహణలో పోలీసులు ఎన్నో త్యాగాలు చేసి సేవలు అందిస్తున్నారు. ఈక్రమంలో ప్రాణాలొదిన ప్రతీ అమర పోలీసులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న మాట్లాడుతూ అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకొని విధుల్లో పునరంకితమవుదామని జిల్లాఎస్పీ వి.రత్న పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు.ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులలో విరోచితంగా పోరాడి అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేమన్నారు. పోలీసుల విధివిధానాలు ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణంలో పోలీసులు యొక్క భూమి తను ప్రజలకు అవగాహన పెంపొందించిందికే పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు పోలీసులు ఏ విధంగా పనిచేస్తారు పోలీసుల సేవలు త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ఎంతో తోడ్పడతాయన్నారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను 65 ఏళ్లుగా నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లాలో 12 వరకు ఇతర రాష్ట్రాల సరిహద్దుల్లో బోర్డర్ పోలీస్ స్టేషన్లో ఉన్నాయని ప్రజా సంరక్షణ ధ్యేయంగా ముందుకెళ్తున్నామని ముఖ్యంగా మహిళలు చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి నివారణకు కృషి చేస్తున్నామన్నారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ విధి నిర్వహణలో పోలీసులు అంకితభావంతో చేస్తున్న సేవలు చేసిన త్యాగాలు వృధా కావన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణార్పణం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేమన్నారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ, జడ్జిలు,అధికారులు, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని , కలెక్టర్ ఎస్పీ పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు.

పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా .... ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను సన్మానించి కుటుంబ సభ్యులకు కలెక్టర్ ,ఎస్పీ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్జ్ లు రాకేష్ ,శైలజ , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు గారు, (ఏ.ఆర్), డీఎస్పీ విజయ్ కుమార్ గారు, డీఎస్పీలు విజయ్ కుమార్ , శ్రీనివాసులు, శివన్నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు, ఏవో సుజాత, సిసి రాఘవేంద్ర, ఎస్బి సీఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ,ఆర్ ఐ లు, వలి,చంద్రశేఖర్ రవికుమార్ , ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్,ఆర్ ఎస్ ఐ లు,ప్రదీప్ సింగ్ వెంకటేశ్వర్లు, సిఐలు ఎస్ఐలు, ప్రముఖులు, డిపిఓ సిబ్బంది మరియు అమర పోలీసు కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సోమవారం చిలమత్తూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెరిటేజ్ కంపెనీ లిమిటెడ్ వారి తరఫున జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు రూ 2.50 లక్షల విలువైన 5 కంప్యూటర్లు, జిరాక్స్ మెషిన్, సౌండ్‌సిస్టం అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.3 లక్షల విలువైన 9 కంప్యూటర్స్, ప్రింటర్ జిరాక్స్ మెషిన్ అందజేశారు. టేకులోడు గురుకుల బాలికల పాఠశాలకు రూ 1,50 లక్షల విలువ చేసే ఫ్యాన్లు అందజేశారు.ప్రహరీగోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు.కార్యక్రమంలో హెరిటేజ్ సీఈవో ఉపేంద్ర పాండే, సుమిత్ర, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, బాలాజీ, మండల కన్వీనర్ రంగారెడ్డి, జనసేన చిన్న ప్రవీణ్, శ్రీదేవి కూటమి నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన వసుంధర

హిందూపురం: పట్టణం ముద్దిరెడ్డిపల్లిలో అండర్-17వ రాష్ట్రస్థాయి వాలిబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి సోమవారం ప్రారంభించారు. వసుంధరాదేవి మాట్లాడుతూ, యువత చదువుతోపాటు క్రీడలు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని,క్రీడలుఅన్ని రంగాలకు స్ఫూర్తి దయకమని, క్రీడల పట్ల బాలయ్య చిత్తశుద్ధి ఉందన్నారు. క్రీడలను ప్రోత్సహించాలని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంకు రూ.2 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. చిలమత్తూరు మండలంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3 లక్షలు విలువగల 9 కంప్యూటర్లు, జిరాక్స్, ప్రింటర్లు, జడ్.పి.హెచ్ హై స్కూలుకు రూ.2.50 లక్షల విలువగల ఐదు కంప్యూటర్లు, జిరాక్స్ మెషిన్, సౌండ్ సిస్టమ్ హెరిటేజ్ సంస్థ సౌజన్యంతో నందమూరి వసుంధర దేవి బహుకరించారు. అనంతరం చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో భూ ఆక్రమణలు కోకొల్లలు-ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రామగిరి: గత వైసీపీ హయాంలో జరిగిన భూ ఆక్రమణలు కోకొల్లలు అని, వాటికి హద్దే లేకుండా పోయిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రామగిరి మండలకేంద్రంలో సోమవారం ప్రజా రెవెన్యూ దర్బార్ భూ సమస్యల పరిష్కార వేదికను ధర్మవరం ఆర్డీవో మహేష్, మండల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మండలం లోని అన్ని గ్రామాల నుంచి రైతులు బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ బాధలు చెప్పుకోగా ఎక్కువగా రైతులకు చెందిన భూములను మరొకరు ఆన్లైన్ లో పేర్లు మార్చుకొని కబ్జా చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అసలు రైతు ప్రమేయం లేకుండా పొలాలు మరొకరు పేరు మీద ఎలా వెళ్లాయన్నదానిపై పరిటాల సునీత ఆరా తీశారు. మరికొంతమంది సరిహద్దు సమస్యల గురించి ఫిర్యాదులు చేశారు. జగనన్న భూ సర్వేలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం 178మంది తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేశారు. వీటిలో కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. మిగిలిన సమస్యలకు సమగ్రంగా సర్వే చేసి అలాగే రికార్డుల మార్పుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిటాల సునీత మాట్లాడుతూ వైసిపి నాయకులు ప్రజలకు మంచి చేయడం అటు ఉంచితే.. అమాయక రైతుల పొలాలను కాజేశారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కువగా ఇలాంటి భూ ఆక్రమణలు ఉన్నాయన్నారు. రైతులు చాలా మంది తమ దృష్టికి సమస్యలు తీసుకొచ్చారని.. అందుకే ఈ ప్రజా రెవెన్యూ దర్బార్ ను నిర్వహించామన్నారు. ప్రతి సమస్యకి పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు. మిగిలిన మండల కేంద్రాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక గోట్లురు రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి సమాచారం హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ రెహ్మాన్ వ్యవసాయ శాఖ ఏడి కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రాధాన్యత, చట్టంలోని పలు అంశాలు సిబ్బందికి వివరించారు. సమాచారం ఇవ్వడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వివరించామని వారు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచారం భద్రపరచాలని తర్వాత వచ్చే వారికి అప్పగించారని వారు తెలపడం జరిగిందన్నారు. సమాచార హక్కు చట్టం సమాచారం రిజిస్టర్లు నిర్వహించాల్సిందిగా తాము సూచించడం జరిగిందని తెలిపారు. ఏవో ముస్తఫా సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సభ్యులు ఆయాజ్ భాష, లింగమయ్య, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలపై స్పందించిన జాతీయ చేనేత నాయకురాలు

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను చూసి జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ స్పందించారు. ఈ సందర్భంగా కేశవనగర్ 8వ వార్డు కెళ్లి చేనేత కార్మికుల కుటుంబాలను పరామర్శించారు. వారు పడుతున్న కష్టాలు అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు వార్డు ఇంచార్జ్ ధనుంజయ ఉన్నారు. కొన్ని రోజులుగా వస్తున్న వర్షానికి మగ్గంలోకి నీరు చేరడంతో చేనేత కార్మికులు ఎంత నష్టపోయారో అనే విషయాన్ని గ్రహించి వారు ఆవేదన వ్యక్తం చేశారు. జయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం నేతన్నలు పడుతున్న ఇబ్బందులు చెప్పలేని పరిస్థితి. మురికి కాలువల గుండా మురికి నీరు మగ్గం గుంతలోనికి చేరి మగ్గం తడవడంతో, ద్యామేజీఐ నేతన్నులు పెద్ద మొత్తంలో ఆదాయాన్ని నష్టపోతున్నారని, నష్టాన్ని కూడా చవిచూసి ఎలా బ్రతకాలో అని వారి ఆవేదన నన్ను కలిసి వేసిందని తెలిపారు. మగ్గం లోకి నీరు చేరడం గోడలు కూడా నాని కూలిపోవడానికి అవకాశం ఉందని, గోడలకు కూడా కరెంటు తగిలే అవకాశం ఉందని, దీంతో చేనేత కుటుంబ సభ్యులు కూడా ఈ విద్యుత్ శాఖకు గురి అయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ విషయాన్ని గతంలో మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితము లేదని వారు మండిపడ్డారు. ఇప్పటివరకు జరిగిన నష్టానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, చేనేతలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నేతన్నలు పెద్ద ఎత్తున తమ కష్టాలను నాతో చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇక్కడి విషయాన్ని ధర్మారం ఎమ్మార్వో కు, కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

ఇంటి నిర్మాణాలకే ఇసుక ఉచిత ఇసుక

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో ఎద్దుల బండి వాళ్లు ఉచితంగా ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతి ఉండెను. ఇందులో భాగంగానే ట్రాక్టర్ లో కూడా ఉచితంగా ఇసుకను తీసుకొని వెళ్ళుటకు అనుమతి కలదని ఆర్డీవో మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేవలం ఇల్లు కట్టుకొని యజమాని ఆధారంగా చేసుకొని యజమాని ద్వారానే ట్రాక్టర్లో ఉచిత ఇసుకను తీసుకొని వెళ్ళుటకు అనుమతి కలదని, ట్రాన్స్పోర్ట్ ఖర్చు మాకు సంబంధం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టేందుకే ప్రభుత్వం ఉచితంగా ఇసుకను పంపిణీ చేస్తోందని వారు గుర్తు చేశారు. సొంత ఇంటి నిర్మాణానికి మాత్రమే ఇసుకను ఉపయోగించాలని, అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అది కూడా ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే అనుమతించబడునని, టిప్పరకు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతి లేదని వారు స్పష్టం చేశారు. తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో సీసీ రేవు, పిసి రేవు వద్ద నుండి ఉచితంగా ఇసుకను పొందే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఈ ఉచిత ఇసుక పంపిణీ చట్టపరంగా, ప్రభుత్వం నిర్ణయించిన షరతులు మేరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

23న సర్వసభ్య సమావేశం-ఎంపీడీవో సాయి మనోహర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాయిమనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, మండల పరిధిలోని సర్పంచులు, మండల సాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు. ఈసమావేశంలో అత్యవసరమైన విషయాలపై చర్చించే అవకాశం ఉందన్నారు.

ధర్మవరం మాజీ అధ్యక్షులు మృతి- పలువురు సంతాపం



విశాలాంధ్ర-ధర్మవరం: చిరంజీవి అభిమాన సంఘం మాజీ అధ్యక్షులు గంటపార రంగనాయకులు సోమవారం కోట వీధిలో వారి కుటుంబం వద్ద ఆకస్మికంగా మృతి చెందారు. గంటపార రంగనాయకులు ధర్మవరంలో బేల్దారి సంఘం మాజీ అధ్యక్షుడిగా పనిచేస్తూ ఎంతో మంచి పేరును సంపాదించుకున్నాడు. అనురాగం ఆప్యాయతలను పంచుతూ అందరి వద్ద మంచి గుర్తింపును కూడా తెచ్చుకోవడం జరిగింది. కీర్తిశేషులు గంటపార రంగనాయకులు మృతి పట్ల చిరంజీవి అభిమాన సంఘం వారు, బేల్దారి సంఘం వారు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఇంటి వద్దకు చేరుకొని ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంటపార రంగనాయకులు మృతి కుటుంబానికి తీరని లోటు అని వారు బాధను వ్యక్తం చేశారు. వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని తెలిపారు.

అమర వీరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం-డీఎస్పీ

విశాలాంధ్ర-ధర్మవరం: అమరవీరుల ఆశయ సాధనకు అందరూ కృషి

చేద్దామని డిఎస్పి శ్రీనివాసులు తెలి పారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ ఎదుట ఉ న్న అమరవీరుల స్థూపానికి డిఎస్పి శ్రీనివాసులతోపాటు వన్టౌన్ సిఐ.నాగేంద్రప్రసాద్, టూటౌన్ సిఐ రెడ్డప్ప, ట్రాఫిక్ ఎస్ఐ. వెంకటరాముడు, ఎస్సై గోపికృష్ణ తోపాటు, ఏఎస్ఐ కేతన్న, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి సెల్యూట్ చేసి ఘన నివాళులర్పించారు.2 నిమిషాలు మౌనం పాటిస్తూ, తమ విధి బాధ్యతను తెలిపారు. డిఎస్పితో పాటు సిఐలు మాట్లాడుతూ పరిరక్షణ, తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మత చాందసవాదులు, అసాంఘిక శక్తుల నుంచి సామాన్య మానవులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు తమ ప్రాణాలు పణంగా పెడుతున్నామని తెలిపారు. ప్రతి పోలీసు దేశానికి వెన్నెముక లాంటి వారిని తెలిపారు. ఈ అమరవీరుల వారోత్సవాలు ఏడు రోజులు పాటు జరుగుతాయని తెలిపారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

అమరవీరుల దినోత్సవం ను పురస్కరించుకొని పట్టణంలో కళా జ్యోతి సర్కిల్ దగ్గర గవర్నమెంట్ హై స్కూల్ నందు పోలీసు అమరవీరులతో దినోత్సవ సందర్భంగా రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం పోలీస్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు అని తెలిపారు.పట్టణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సమాజం కోసం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తాం ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోనూ రక్తదానం గొప్పది. ఈరోజు ఇంత కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుముఖ్య అతిథులు సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసులు గారు వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ టూ టౌన్ సిఐ రెడ్డప్ప రూరల్ ఏ ఎస్ ఐ నాగరాజు కేత లోకేష్, హెచ్డిఎఫ్ బ్యాంక్ సుబ్బరాయుడు సిబ్బంది రజిని ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ రక్త బంధం ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమార్ జయప్రకాష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 22, అక్టోబర్ 2024

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ మండలం ఇంద్రావతి వద్ద ఉన్న హెచ్ఎల్సి, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న పంపింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఒక ప్రణాళికను రూపొందించుకొని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో తాగునీటి అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులు కూడా ఆదేశించామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గం లో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందన్నారు. కొత్తగా పైప్ లైన్లు నిర్మాణాలు, పంప్ హౌస్‌లు ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్సి, హంద్రీనీవా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

పైసలిస్తేనే పనులు చూపిస్తాం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు పనులు కల్పించే మహెూ న్నత కార్యక్రమముగా పేరుగాం చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పైసలిస్తే పనులు చూపి స్తామని స్థానిక ఉపాధి హామీ సిబ్బంది నిర్వాకం సూచిం చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. అడిగిన వెంటనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పేదలకు పనులు కల్పించాల్సిన అధికారులు, తాము పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా నిర్మూలించాల్సిన అధికారులే ఇలా వ్యవహరిస్తే, బ్రతుకు దేవుడా అంటూ కాయ కష్టాన్ని నమ్ముకున్న కూలీల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలు కు పలువురికి రెండు నెలలైనా కూలీల డబ్బులు ఇవ్వ లేదంటూ అడగగా మీరు ఎక్కడ పని చేశారు అంటూ వ్యంగంగా సమా ధానం చెప్పడంతో ఆక్రోసించిన కూలీలు, పనిచేసి రెండు నెలలు అయి నదని దాదాపు 30 మందికి కూలీలు ఇవ్వాలని తెలపగా, వారిపై టెక్నికల్ అసిస్టెంట్ అయూబ్ అన్సార్ చిరుబురులాడాడు, విషయం తెలుసు కొన్న ఏపీవో అప్పు స్వామి నాయుడు వారితో సమాధాన పరుస్తూ త్వరలో చేసిన పనులు పరిశీలించి ఆ బిల్లు పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అధికారి మా గ్రామంలో పైసలు ఇచ్చిన వారికే పనులు చూపిస్తున్నాడని, ఇవ్వని వారికి పనులు లేవంటూ వెనక్కి పంపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇది ఇలానే కొనసాగితే మా కూలీల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎద్దుల బండ్ల పోటీలు రైతుల్లో ఆనందాన్ని కలిగిస్తాయి..

విశాలాంధ్ర-కొత్త చెరువు: ఎద్దుల బండ్ల పోటీలతో రైతుల్లో ఆనందాన్ని కలిగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎద్దుల బండ్ల పోటీలకు ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వాల్మీకి జయంతి ఉత్సవాల్లో భాగంగా కొత్తచెరువు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందదగ్గ విషయం అన్నారు. పోటీ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. రైతులు ఎప్పుడు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండటంవల్ల వారికి ఎలాంటి మానసిక ఉల్లాసం ఉత్సాహం ఉండదని, అలాంటి వారికి ఈ ఎద్దుల బండ్ల పోటీల్లో పాల్గొని మంచి ఆనందాన్ని కలిగించే అవకాశం రావడం చాలా అరుదుగా లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కొత్త చెరువు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు ఎంతో ప్రశాంతంగా ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించడం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాచీన కాలపు పోటీలు నిర్వహిస్తూ ఎంతో ఐకమత్యంగా అందరూ కలిసికట్టుగా పాల్గొనేవారని పేర్కొన్నారు.పోటీ నిర్వాహకులు వాల్మీకి భాస్కర్ ఆ సంఘం వాల్మీకి సభ్యులను మాజీ మంత్రి అభినందించారు. అనంతరం ఈ ఎద్దుల బండ్ల పోటీలో ప్రథమ బహుమతి పొందిన లెజెండ్ ధర్మ ఎద్దులకు రూ.40 వేలు , ద్వితీయ బహుమతి వాలి సునామి వెంకటేష్ ఎద్దుల జంటకు రూ.30 వేలు, తృతీయ బహుమతి శ్రీధర్ నాయుడు ఎద్దుల జంటకు రూ.20వేలు, నాలుగవ బహుమతి చలపతి నాయుడు ఎద్దుల జంటకు రూ.10వేలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, డిపో భాస్కర్, వాల్మీకి సంఘం నాయకులు భాను ప్రకాష్ ,రాజా, శ్రీనివాసులు, నాగేంద్ర, బండి లక్ష్మన్న ,అక్కులప్ప, సాకే నర్సింలు, విజయ్, ఎల్లప్ప పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

ఎస్సైని కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సురేష్‌ను స్థానిక సీపీఐ మండల నాయకులు సోమవారం పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్ రాముడు, సీనియర్ నాయకులు రామకృష్ణ డేనియల్ మల్లికార్జున తదితరులు ఉన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి మరమ్మత్తులు చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహల్‌లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, క్వార్టర్స్ శిథిలావస్థకు చేరాయని, వాటికి మరమత్తు చేయాలని సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు, వైద్య సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వర్షాలు వస్తే వర్షపు నీరు అన్ని అక్కడికి వస్తాయని, ప్రజలకు సేవ చేసేందుకు ఇబ్బందిగా ఉందని, వెంటనే వాటికి మరమ్మత్తులు చేయించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి బందూరు, దేవగిరి, రంగాపురం క్యాంప్, ఎల్బీనగర్, కోలగనహళ్లి, తదితరు గ్రామాల నుండి వైద్యం కోసం ఉద్యహల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వస్తుంటారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మత్తులు చేసి శిథిల వస్తులో ఉన్న క్వార్టర్స్‌ల స్థానంలో కొత్తవి నిర్మించాలని వైద్య సిబ్బంది వినతి పత్రంలో పేర్కొన్నారు. వైద్య సిబ్బంది గోవర్ధన్, శశికళ దేవి, రమాదేవి పాల్గొన్నారు.

రోడ్లకు గుంతలు... ప్రయాణీకులకు ఇక్కట్లు

విశాలాంధ్ర-రాప్తాడు: రోడ్లకు గుంతలు పడడంతో రాకపోకలు సాగించేందుకు ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని సెరికల్చర్ కార్యాలయం ఎదుట ఉన్న తారు రోడ్డు ఛిద్రమై లోతుగా గుంతలు పడడంతో

హైదరాబాదు నుంచి తమిళనాడుకు, బెంగళూరు నుంచి తాడిపత్రికి, తమిళ నాడుకు, అనంతపురం నుంచి బెంగళూరుకు నిత్యం ప్రయాణికులను చేరవేసే బస్సులతో పాటు సిమెంటు, స్టీలు లోడుతో కూడిన లారీలు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రహదారిపై ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు అనేక ఆపసోపాలు పడాల్సి వస్తోంది. రైల్వే బ్రిడ్జి కింద కూడా గుంతలు పడి కంకర తేలింది. మరోపక్క రాప్తాడు బస్టాండ్ నుంచి నగరంలోకి వెళ్ళేటప్పుడు ఉన్న స్పీడ్ బ్రేకర్ పక్కన పెద్ద గుంతలు పడడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణం చేసేటప్పుడు గుంతల్లో వాహనాలు చక్రాలు పడి మరమ్మ తులకు గురవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.

సీనియర్ బీజేపీ నాయకులు మృతి..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం లో కోట వీధి శ్రీ ఎల్లమ్మ సమీపంలో నివాసముంటున్న బీజేపీ సినియర్ నాయకులు మున్నేయ్య (66) అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. మున్నేయ్య మృతికి నివాలలు అర్పించిన బీజేపీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, అనంతపురం జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు తేగదొడ్డి తిమ్మారెడ్డి గుత్తి పట్టణ అధ్యక్షులు మూలింటి బాలకృష్ణ బీసీ వెంకప్ప, రొయల నారాయణ, మాణిక్యం, బావిగడ్డ మనోజ్ కుమార్, రామాంజనేయులు మనోహర్ డిబి రంగరాజు, హాజీ, తదితరులు పాల్గొని భౌతిక దేహాన్ని కి నివాళులు అర్పించారు.. అనంతరం ఆయన బీజేపీ పార్టీలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మున్నేయ్య భారతీయ జనతా పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకతగా సౌమ్యుడిగా పేరు సంపాదించుకున్న వ్యక్తి అని బిజెపి నాయకులు కొనియాడారు.

ఘనంగా ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో ఉన్న ఎగువపేటకు చెందిన శ్రీ ఏటి గంగమ్మ గుడి ఆవరణంలో శివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహాల దాతలు ఓరం సూర్యనారాయణ రెడ్డి ఓరం హేమలత దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దాదాపు నాలుగు లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కమిటీ మెంబర్లు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు కారుకులైన ఓరం సూర్యనారాయణ రెడ్డి వారి కుటుంబానికి దేవుడు చల్లగా చూడాలని తెలిపారు.

జిల్లా అధ్యక్షురాలిని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-మడకశిర: జిల్లా వైసీపీ అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్‌ను మడకశిర మండల కన్వీనర్ రామిరెడ్డి,జడ్పిటిసి సరోజమ్మ మూర్తి కలిసి ఈనెల 27వ తేదీన చందకచర్ల గ్రామంలో జరిగే రామిరెడ్డి మనుమడు అరుణ్ కుమార్ రెడ్డి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని ఉషాశ్రీకు అందించారు. వివాహానికి తప్పకుండా హాజరవుతానని సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. మరో మూడు సంవత్సరాలలోనే జమిలి ఎన్నికలు వస్తాయని మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తారని మీరందరూ చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో, పార్టీని మరింత ముందుకు నడిపించాల్సిం దిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల కన్వీనర్ నరసింహమూర్తి, స్థానిక వైసీపీ నాయకులు నాగభూషణ్ రెడ్డి, నరేష్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్ సెంటర్‌నందు భోజన వసతి ఏర్పాటు

విశాలాంధ్ర-పెనుకొండ: మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కాలేజ్ నందు బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ నందు అభ్యర్థులకు ప్రతిరోజు ఉచిత భోజన వసతిని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, మంత్రి ఫోన్లో స్పందిస్తూ అభ్యర్థులకు మధ్యాహ్నం భోజనానికి ఇబ్బంది కలకూడదని, ఉద్దేశంతో అందరికీ భోజన వసతి కల్పిస్తున్నామని, అభ్యర్థులు వారు మంచి తర్ఫీదు పొందటానికి ఆకలి అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

కేఎన్ పల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభం

విశాలాంధ్ర-గుడిబండ: మండలం పరిధిలోని కుంబార నాగేపల్లి గ్రామంలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యజమాని తిప్పేస్వామి మాట్లాడుతూ మండలంలోని ప్రజలు పెట్రోల్ వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిరస్మరణీయుడు విద్వాన్ విశ్వం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: విద్వాన్ విశ్వముగా ప్రసిద్ధి చెందిన మీసరగండ విశ్వరూప చారి గొప్ప సాహితీవేత్తగా, పత్రికా సంపాదకుడుగా, రాజకీయవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి ప్రతిష్టల అందుకున్న విద్వాన్ విశ్వం రాయలసీమ సౌందర్యాన్ని విషాదాన్ని తన కావ్యాలలో చిత్రించిన అక్షర యోధుడు అని సాహితీ ప్రియులు కొనియాడారు. విద్వాన్ విశ్వం 19వ జయంతి సందర్భంగా సోమ వారం మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం, తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ నందు విద్వాన్ విశ్వం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి ప్రసంగిస్తూ, విద్వాన్ విశ్వం రాయలసీమ ప్రాంత ఉన్నత్యాన్ని అనంతపురం ప్రజల స్థితిగతులను అనేక కావ్యాల ద్వారా తెలుగు సాహిత్యానికి అందిం చారని కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర ప్రసంగిస్తూ, ఒకనాడు, వీరి కన్య, పెన్నేటి పాట, మాణిక్య వీణ తదితర రచనల ద్వారా తెలుగు సాహిత్యంలో కీర్తి గడించిన అక్షర యోధులు అని కొనియాడారు. నవ్య సాహిత్య మాల అనే ప్రచురణ సంస్థను ఏర్పాటు చేసి నవ్య సాహితీ అనే పత్రికకు సంపాదకత్వం వహించడమే కాకుండా మీ జాన్, ఆంధ్ర పత్రిక, ప్రజాశక్తి మొదలైన పత్రికలకు సంపాదకత్వం వహించి సమాజాన్ని జాగృత పరచిన గొప్ప పత్రిక సంపాదకుడని, విలువలతో కూడిన వ్యక్తిత్వంతో మూర్తి భావించిన వ్యక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో టీవీ రెడ్డి, డాక్టర్ నానీల నాగేంద్ర, హెచ్ నాగ లింగయ్య, గంగిరెడ్డి, అశ్వర్థ రెడ్డి, విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, శ్రీనివాసులు, మస్తానప్ప, విజయ భాస్కర్ రెడ్డి, వడ్డే సుధాకర్, జయరాం తదితరులు హాజరై విద్వాన్ విశ్వం సాహితీ సేవను కొనియాడారు.

చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో చోరీ

విశాలాంధ్ర- పుట్లూరు: మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామ సమీపంలో ఉన్న చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు గుడి తలుపులు పగలగొట్టి చోరీ చేయడం జరిగినది గుడిలో ఉన్న రూ.10వేల నగదు, రెండు జతల ఇత్తడి దీపాలను ఎత్తుకెళ్లారని, ఈ చోరీలో మొత్తం విలువ రూ. 18 వేల వరకు ఉంటుందని గుడి పూజారి నారాయణరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు..

విశాలాంధ్ర-పామిడి: పామిడిలోని బిసిసి రోడ్డు అంబేద్కర్ సర్కిల్లో అక్రమంగా నిర్మించుకొన్న షాపులను, బంకులను సోమవారం ఇఓ.గోపాల్ దగ్గర వుండి తొలగిస్తున్నారు. ఈప్రాతం జన సమూ ఖంతో ఎప్పుడూ కిక్కిరిసి పోతుంటుంది. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడేది. వాహనాలు ఢీ కొనడంతో రోజూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారు.రోజూ వందలాది వాహనాలు, వేలాదిమంది బాటసారులు నడిచే ప్రధాన కూడలిలో ప్రజల సమస్యలను గుర్తించి చర్యలు చేపట్టినందుకు ఇఓ గోపాల్‌కు ప్రజలు అబినందనలు తెలుపుతున్నారు.

పుట్ట గొడుగులు తిని ఏడుగురికి అస్వస్థత

విశాలాంధ్ర- చిలమత్తూర్ రూరల్: చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని ఆదేపల్లి గ్రామంలో సోమవారం పుట్ట గొడుగులు తిని ఏడు మంది అస్వస్థకు గురైన సంఘటన చోటుచేసు కుంది, గ్రామ స్తులు తెలిపిన వివరాలు, అదే పల్లి గ్రామ వాసి అయిన వెంకటస్వామి పుట్ట గొడుగులు

తీసుకొని వచ్చి వాటిని గృహంలో ఉదయం ఆహా రముగా వండుకొని తిన్నారు. దీంతో శ్రీనివాసులు, రంగప్ప, అలివేలమ్మ, లక్ష్మి, ఆదినారాయణ , శాంతమ్మలు వాంతులు చేసుకోవడంతో, విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, డాక్టర్ తేజస్విని ప్రథమ చికిత్సలు చేసి, మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రసాభాసగా ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం సోమవారం గ్రామ సర్పంచ్ మీనుగా లలిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ నరసింహులు హాజరయ్యారు సమావేశం ప్రారంభం కాగానే అధికారులు అజెండా చదువుతుండగా టిడిపికి చెందిన వార్డు సభ్యులు రామాంజనేయులు, నిరంజన్ గౌడ్, రవి ప్రభాకర్ తదితరులు జోక్యం చేసుకొని పంచాయతీ ఉపసర్పంచ్ వన్నప్ప గ్రామ పంచాయతీ ఆదాయ వనరులకు సంబంధించిన లక్ష రూపాయలు బకాయి ఉన్నారని, చెల్లించకుండా సమావేశంలో పాల్గొంటున్నారని డబ్బు చెల్లించిన తర్వాతే ఆయన సమావేశంలో పాల్గొనాలని పట్టుపట్టారు. దీంతో వైసీపీ వార్డు సభ్యులు

అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. తనకు గడువిస్తే బకాయి చెల్లిస్తానని వన్నప్ప హామీ ఇవ్వడంతో టిడిపి సభ్యులు శాంతించారు. అనంతరం ఉరవకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటైన కొలిమి లేఅవుట్, రాయంపల్లి లేఅవుట్కు పయ్యావుల కేశవ్ కాలనీగా పేరు పెట్టేందుకు అలాగే సదర కాలనీ లకు స్వాగతం ద్వారములు ఏర్పాటు చేయాలన్నారు. దీనిని సమావేశం ఆమోదించాలని టిడిపి సభ్యులు పేర్కొన్నారు. దీనికి వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వార్డు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి కార్యదర్శి గౌస్ సాహెబ్ ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 20 మంది వార్డు సభ్యులు ఉండగా సమావేశానికి 18 మంది హాజరయ్యారు వీరిలో పది మంది సభ్యులు కాలనీ పేరు నమోదుకు ఆమోదం తెలుపగా 8 మంది సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మెజార్టీ సభ్యులు పయ్యావుల కేశవ్ కాలనీ పేరు పెట్టేందుకు ఆమోదం తెలిపారు.

ఉరుముల కళాకారులను ఆదుకోండి మహాప్రభో..

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రంలోనే ఉమ్మడి అనంత పురం జిల్లాలో ఉన్న ఉరుము వాయిద్యములకు ఒక ప్రత్యేకత ఉందని గుర్తుచేస్తూ, ప్రభుత్వం తమకు పెన్షన్,ప్రభుత్వ గుర్తింపు కార్డులు, కనీస గౌరవ వేతనము ఇవ్వాలని ఉరుము కళాకారుల రాష్ట్ర కన్వీనర్ పూలకుంట రాము డిమాండ్ చేశారు. సోమవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో మూడు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పాండురంగమూర్తి, పూలకుంట రాము, ఎంఎస్ మూర్తి మాట్లాడుతూ పూర్వం నుంచి మాల కులస్తులు శాలివాహన, శాతవాహన కాలం నాటికంటే ముందు నుంచి వంశపారంపర్యంగా పురాతన దేవాలయాల కొలువులలో వివిధ రకాలైన వాయిద్య కళలు అనగా ఉరుములు కొట్టడం, కొమ్ములు ఊదడం, పొమ్మలు, మాల దాసరి, ఆసాదు, దాసప్ప, బ్యాండ్ సెట్ లాంటి వాయిద్య కళలను తమ కుల వృత్తిగా భావిస్తూ అక్కడ వచ్చే కానుకల ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటున్నట్లు తెలిపారు. కాబట్టి మాల కులంలో 16 సంవత్సరాల నుంచి 45 ఏళ్లలోపు ఉన్న యువ కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డుతో పాటు కనీస గౌరవ వేతనం కల్పించాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మాలలకు రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకొని కళాకారులను ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మడకశిర తాలూకా అధ్యక్షులు పాండురంగమూర్తి, జిల్లా ఎస్సీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎంఎస్ మూర్తి, ఉరుముల కళాకారులు నాగరాజు, సత్యమయ్య, మైలసముద్రం రాము, నరసింహులు, గంగంపల్లి కేశప్ప, సోము, నాగభూషణ, పుల్లన్న, లక్కప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసే ఏకైక వ్యక్తి పోలీస్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రజల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసే ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో జిల్లా జడ్జి శ్రీనివాసులు, డిఐజి షిమోషి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959లో మన దేశ సరిహద్దుల్లో చైనాతో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుని స్మరించుకుం టూ ఈ వారోత్సవాలు నిర్వహించుకుం టున్నామన్నారు. కేవలం అదొక సంఘట నలోనే కాకుండా తరచూ అసాంఘిక శక్తులతో పోరాడే సమయంలో ఎంతో మంది పోలీసులు కోల్పోతున్నామని అన్నారు. అలాంటి వారి కుటుంబాలకు మనం ఎంత చేసినా తక్కువేనని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో అత్యంత కష్టం, ప్రాణాలకు తెగించి చేసే ఉద్యోగం పోలీస్ వృత్తి మాత్రమేనని అన్నారు. పోలీసులకు విధినిర్వహణలో ఎన్నో సవాళ్లు ఉంటాయని... వారికి ప్రజలంతా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు కుమార్ సహకారం ఎప్పటికీ ఉంటుందని దగ్గుపాటి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏఎస్పి రమణమూర్తి, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు రూ.4500 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - అగళి : రాష్ట్రంలోని గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వం రూ.4500 కోట్లు కేటాయించిందని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్లసముద్రం పంచాయతీ అయ్యవారిపల్లి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి సిసి రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ జైపాల్ పూజ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13326 గ్రామ పంచాయతీలలో ఒకటేసారి అభివృద్ధి కార్యక్రమాల కోసం చర్చించి తీర్మానించిన ప్రతిపాదనల మేరకు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు గౌ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి గ్రామపంచాయతీలకు 4500 కోట్లతో నిధులు తీసుకువచ్చిన ఘనత పవన్‌కే దక్కిందని అందులో భాగంగానే తాగునీరూ సిసి రోడ్లు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రారంభోత్సవ కార్య క్రమాలను జరుపుకుంటున్నామని అలాగే రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్ర అన్ని అన్ని రంగాలలో కూడా అభివృద్ధి వైపు దూసుకుపోతున్నదని తెలిపారు. రాబోవు రోజుల్లో మడకస నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి వైపు పరుగత్తించేందుకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లో కంకణం కట్టుకొని నియోజకవర్గాన్ని పని చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎండిఓ సానిబాయ్, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారులు, ఉపాధి హామీ అధికారులు, తెలుగుదేశం మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ జైపాల్, బిజెపి కార్యవర్గ సభ్యులు సి ఎల్ లింకప్ప, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండె జబ్బు బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలోని మాకొడికి ఉన్నత పాఠశాల నందు హిందీ ఉపాధ్యాయుడు పనిచేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆదుకున్నారు. వివరాల్లోకెళ్తే, కుందుర్పి మండల కేంద్రానికి చెందిన శాంతరాజు హృదయ సంబంధిత వ్యాధితో నెలరోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్నప్పటికీ శాంతరాజు ఆరోగ్యం విషమంగా ఉన్నది నిరంతరం ఆయాసం బాధ పడుతూ ఉండేవాడు మందులు వాడిన ప్రయో జనం లేకపోయింది కళ్యాణ దుర్గంలో హాస్పిటల్ చూపించు కునిగా బెంగళూరులో ఆపరేషన్ చేయించుకున్న డాక్టర్లు సూచించారు శాంతా రాజ్ కుటుంబం వద్ద వైద్యానికి డబ్బులు కుటుంబ సభ్యులం దరూ నిస్సాయ స్థితిలో ఉండ పోయారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న శాంతరాజు ఆరోగ్యం గురించి బంధువులు స్నేహి తుల ద్వారా ఇన్ఫినిటీ చారిట బుల్ ట్రస్ట్ చైర్మెన్ బద్దేనాయక్‌కు తెలపగా రాత్రికి రాత్రే బెంగళూరు పంపించి చికిత్సకు అవసరమైన ?20 వేలు రూపాయలను శాంతరాజు చెల్లెలు అరుణకు పాఠశాల విరామ సమయంలో ఆర్థిక సాయాన్ని అందించాడు ప్రాణాపాయలసితి నుంచి కాపాడినందుకు ఉపాధ్యాయ బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భాస్కర్, చిరంజీవి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.